**నీతిగా బ్రతకాలనుకోడం తనకూ, సమాజానికీ మంచిదే. అందుకు ఫలితాన్ని ఆశిస్తే...వ్రతం చెడినా ఫలితం దక్కని పర్యవసానమే!**

వెంకటేశ్వరా టింబరు డిపోకు ఆఫీసునుంచి అటే వెళ్ళాడు రామారావు. ఈమధ్య యిల్లు కట్టించడానికి చురుకుగా సన్నాహాలు చేస్తున్నాడు. వచ్చిన చిక్కేమిటంటే వర్షాకాలం కావడమే. రెణ్ణెల్ల క్రితం మొదలుపెట్టినా యింకా మూరెడెత్తు గోడ లేవలేదంటే, దానికి వర్షం ఒక కారణమైతే, పనివాళ్ళు మరో కారణం.

సిమెంట్ కాంక్రీట్‌తో రూఫ్ వేయిస్తే భద్రంగా, దిగులు లేకుండా వుంటుందని అందరూ అతనికి సలహా ఇచ్చారు. కాని, దానికయ్యే ఖర్చు భరించే శక్తి రామారావుకు లేదు.

రామారావుకు తెలుసు తనెంతో, తన తాహతెంతో. అందుకే టింబరు డిపోలో కప్పుకు కావలసిన దంతెలు, దూలాలు, ఇతర సామాను తయారు చేయమని అడ్వాన్సు ఇచ్చొచ్చాడు. ఈరోజు సాయంత్రం రమ్మనటంవల్ల ఆఫీసు వదుల్తూనే అక్కడికి వెళ్ళాడు.

డిపోలో షావుకారు కన్పించలేదు. పనివాళ్ళున్నారు.

"పిలుస్తాను, కూకోండి" అంటూ కుర్చీ చూపించాడు ఒకతను.

షావుకారు వచ్చాడు లోపల నుంచి. "సామాను కోసం వచ్చారా సార్!" అడిగాడు.

"ఔను. పూర్తిగా తయారైందా?"

"ఆ. ప్రొద్దునే అయిపోయింది సార్? మీ కోసమే ఎదురు చూస్తున్నాం. డబ్బిచ్చి పట్టుకెళ్ళొచ్చు. మంచిసామాను. చేవ, గీవ హైక్లాసుగా వుంది. ఈ వూళ్లో ఎక్కడా దొరకదు. మాట పోగొట్టుకో కూడదని నేనే దగ్గరుండి చేయించాను. నిన్ననే కడప నుంచి ఒకతను వచ్చి నాలుగువేల సరుకు తీసుకెళ్ళాడు. ఒరే రంగడూ! ఆ బిలు బుక్కు యిలాతే. సార్‌కు చూపిద్దాం" అంటూ చెప్పుకుపోతున్నాడు.

రామారావుకు తెలుసు ఆయనకా మాటలు వ్యాపారం నేర్పిందని. మాటలు వ్యాపారం నేర్పినవైనా సరుకుమాత్రం ఆ వూర్లో అన్ని డిపోలలోకంటే మంచిది దొరుకుతుందని చాలామంది చెప్పారు. స్వయంగా రామారావే అన్ని డిపోలు చూచొచ్చాడుకూడా.


అందుకే "ఎందుకులెండి. సరుకు చూస్తూనే తెలియటంలేదా. జనతా లాడ్జి ప్రక్కనుంది చూడండి, అక్కడి కెళ్ళాను ఉదయం చూద్దామని. అబ్బే సరుకు ఏం బాగాలేదు. ధరైనా తక్కువా అంటే, అదీ లేదు. మీకంటే ఓ యిరవై యెక్కువే చెప్పాడు. ముందుగా యిక్కడికి వచ్చింది నిజంగా చాలా మంచిదయింది" అన్నాడు. జేబులో నుంచి డబ్బు తీసి మొత్తం బిల్లు పదహారు వందల నలభై మూడు రూపాయలలో అడ్వాన్సు నూరు పట్టుకొని మిగిలిన దిచ్చేశాడు.

పనివాడు సామాను తీసుకొనిపోవడానికి బండిని పిల్చుకొని వచ్చాడు. వాడు ఎనిమిది రూపాయలడిగితే బేరం చేసి అయిదు రూపాయలకు ఖాయం చేశారు.

"సార్. మీ సామానంతా ఇక్కడ పేర్చాము. చూసుకోండి. కొన్ని ఇనుప కడ్డీలు కూడా మిగిలాయి. ఒరే, మాబూ! ఆ మూలగోడకు ఆనించాను చూడు, అవి తెచ్చి బండిమీద వేయ్. నేను బయటికి పోయొస్తా. ఏం లోటులేకుండా ఇంటి దగ్గర భద్రంగా దించిరా! నేను పోయొస్తాను సార్" అంటూ బయటికి వెళ్ళిపోయాడు.


పనివాళ్ళు బండిపైన సామాన్లు వేస్తున్నారు. మొత్తం ఒక దూలం, ఇరవై ఐదు దంతెలు, ఒక కిటికీ, రెండువాకిళ్ళు, రెండు అల్మారాలు కొన్నాడు.

ఇక్కడ ఓ విశేషం జరిగింది. రామారావు కొన్న సామాన్లదగ్గర రామారావుది కాని కిటికీ ఒకటుంది. సాధారణంగా ఒక్కొక్కరి సామాను ఒక్కోవైపు పెట్టేస్తారు ఆ డిపోలో. పొరపాటున ఇందులో ఒక కిటికీ చేరివుంది. పనివాళ్లు ఆ పొరపాటును గుర్తించక ఆ కిటికీనికూడా బండెక్కించారు.



సంకోచం పుట్టింది. ఎప్పుడూ ఎవర్నీ మోస గించనివాడు మొదటిసారి ఆ పని చేసే టప్పుడు ఎలా ఫీల్ అవుతాడో ఆ విధం గానే ఫీల్ అవుతున్నాడు.

తప్పని తెలుసు. కాని, అయాచితంగా వస్తుంది. తనేం వార్ని మోసగించలేదుగా. తను వేయమని చెప్పలేదు. వాళ్ళే వేశారు.



# ప్రతించెడినా......

కళ్లే వెంకటరమణ

ఆక్చువల్ గా రామారావుకు రెండు కిటి కీలు అవసరం. కానీ డబ్బు ఎక్కువౌతుందనే ఉద్దేశంతో ఒక కిటికీ సరిపోతుందిలెమ్మని సర్దుకొన్నాడు. ఇప్పుడు అయాచితంగా ఇంకో కిటికీ వస్తుంటే ఎందుకు కాదనాలి అని ఊరుకున్నాడు.

చిన్నచిన్న చినుకులు పడటం ప్రారంభమైంది.

అంతవరకు బండిమీద ఏఏ సామాన్లు వేస్తున్నారు. ఎట్లా వేస్తున్నారు అని చూస్తున్న రామారావు, వారు సామాన్లు వేసేది చూడనట్లు రోడ్డుమీదికి చూపులు మరల్చుకొన్నాడు. అక్కడుండటం కూడా బాగుండదని సామాను వేసేలోపుగా రావచ్చని ఎదురుగావున్న హోటల్ ప్రకాశ్ లోకి దారి తీశాడు. చినుకులలో తడుసుకుంటూ.

అంతవరకు తుంపర్లుగా పడుతున్న వర్షం పెద్ద పెద్ద చినుకులతో ఎక్కువైంది. హోటల్ లోకి పోయేలోపుగానే తడిసిపోయాడు. రామారావుకు భలే కోప మొచ్చింది వర్షం మీద. "అంతకు ముందు రాకూడదా, లేకపోతే హోటల్ లోకి పోయిన తర్వాత రాకూడదా, ఏంవావలో ఏమో!" ఉసూరుమంటూ కుర్చీలో కూలబడ్డాడు.

వర్షం రావడంవల్ల బయటపోయే జనం హోటల్లో చొరబడ్డారు. హోటల్ - వాళ్ళతో నిండిపోయింది.

రామారావు కూడా నిండిపోయాడు కొత్త ఆలోచనలతో. అతని కళ్ళలో ఇప్పుడు కిటికీ మెదలుతున్నది. మదిలో కిటికీ విషయంగా తర్జనభర్జనలు మొద లయ్యాయి.

"వాళ్ళు తనదికాదని కిటికీని క్రిందకు దించరుగదా! ఆ.... దించితే దించనీ మనది మనకుంటే చాలు ఎవరిదో మన కెందుకు.

ఆ మాత్రం తెలిసుంటే బండెందు కెక్కిస్తారు. వారికి తెలియనట్లే. దించ రులే!

ఒక వేళ షావుకారొచ్చి వాళ్ళకి చెప్తా డేమో!

ఇప్పుడేకదా షావుకారు పోయింది. అప్పుడే వస్తాడా! ఇంకో పని చేస్తే సరి పోతుంది. షావుకారు రాకముందే బండి తీసుకొని వెళ్ళిపోతే!

ఛ. ఈ పాడువాన తగ్గేటట్లు లేదు. వానలో పోవడమెట్లా! తొందరగా తగ్గితే బాగుండు.

పనివాడు యింటిదగ్గరికి వస్తాడుకాబట్టి, నా అడ్రసు తెలుస్తుంది. తర్వాత తెలుసు కొని షావుకారు రాడుకదా! ఆ..వస్తేయేం. రెండు కిటికీలు తెచ్చినట్లు ప్రూఫ్ ఏమిటి! ఒకటే కిటికీ అంటే సరిపోతుంది. అంత వరకు ఎవరింట్లోనైనా పెట్టాలి.

షావుకారు కనుక్కోకుండా చేయాలి. కనుక్కున్నా నేరం తనమీద పడకూడదు. లేకపోతే. అమ్మో! ఇంకేమైనా వుందా. పరువుపోదూ." సేఫ్ సైడ్ ఏమిటో ఆలో చిస్తున్నాడు. అతని మనసులో ఏదో తన తప్పేలా అవుతుంది. సరిగా చూసు కోవడం వాళ్ళ బాధ్యత. అసలు షావుకారు అక్కడుండి వేయించాలి. పాపం వాళ్ళకేం తెలుసు కూలిపని చేసుకొనేవాళ్ళకు - అని తప్పంతా షావుకారుమీద రుద్దాడు.

రామారావు ఆలోచనలలో పడి టేబుల్ మీద పెట్టిన కాఫీకూడా గమనించలేదు. కాఫీ చల్లారుతుందని సర్వరు హెచ్చరిస్తే ఆ! అంటూ కాఫీవైపు చూసి చేతికందు కున్నాడు. బాగా వేడిగానే వుంది.

వేడికాఫీ వొంట్లోని చలిని పోగొట్టింది. ఎంతో రిలీఫ్ ఫీలయ్యాడు.

హోటల్ నిండా మూగిన జనం వొక్కొ క్కరే వర్షం తగ్గటంవల్ల వెళ్ళిపోవడం ప్రారంభించారు. బిల్లు చెల్లించి బయట కొచ్చాడు రామారావు.

మళ్ళీ ఆలోచనల్లో పడ్డాడు. తను చేస్తున్న పని సరైనదేనా అని.

రామారావు ఎప్పటినుంచో ప్రిన్సిపుల్ పెట్టుకొన్నాడు. ఇతరుల సొమ్ము ముట్టరాదని. ఇంతవరకు ఎప్పుడూ ముట్టుకోలేదు. ఆ అవకాశమూ రాలేదు. ఎప్పుడైనా పదిపైసలు, పావలా బజార్లో దొరికితే యెవరికైనా యిచ్చేవాడు కానీ. తనుమాత్రం ఖర్చుపెట్టకుండా చూసుకొనే

# వెయ్యేళ్ళ తెలుగు పద్యం

అలరె, వారిజనేత్రా పదాంగుళీ న
ఖాళి, యౌవన వనసీమ నడరు నవ్య
విద్రుమ లతాగ్ర కోరక వితతి నాగ
నగ్ర లాక్షారసంబు సుమాసవముగ.

—తరిగొప్పుల మల్లన.

పాదాల వేళ్ళు చిగురాకులయితే గోళ్ళు మొగ్గలు. ఆ గోళ్ళకు అలంకరించుకున్న లాక్షారసం (ఈనాటి స్త్రీలు గోళ్ళరంగు వేసుకున్నట్లు ఆనాటి స్త్రీలు లక్కరసంతో అలంకరించుకునేవాళ్ళు.) ఆ మొగ్గల్లో వున్న తేనె!

ఇంతవరకూ కవి చేసిన కల్పన, లలితమయినా ఒక విధంగా సాధారణమే ననవచ్చును. కాదంటే చిగురాకులూ, మొగ్గల ఉపమానాలుకాక, లాక్షారసం పూలతేనెగా ఊహించడంవల్ల మరింత సౌందర్యాన్నీ, సమగ్రతనూ తెచ్చారనీ అనవచ్చు. అంతకంటే ముఖ్యమైన విశేషం, ఆ చిగురాకులూ, మొగ్గలూ మామూలు వనంనుంచి వచ్చినవికాక 'యౌవన వనసీమ'నుంచి విరిసినవి కావడం! కవి ఊహాశక్తినీ, ప్రత్యేకతనూ ప్రదర్శించేవి యిటువంటి కీలకాంశాలే! ఇటువంటివే పాఠకుని జ్ఞాపకంలో కేవల వర్ణనగా కాకుండా, మనసులో ముద్రపడిన చిత్రంలా, రంగు మాయకుండా వుండిపోయేవి.

ఈ పద్యం 'చంద్రభాను చరిత్రము' లోనిది.

— శ్రుతి

వాడు. ఎప్పుడూ అర్ధరూపాయకంటె ఎక్కువ దొరకలేదు. అసలు ఏమీ దొరకకూడదనే అనుకొంటాడు. ఎందుకంటే తను అర్ధరూపాయ దొరికిందని ఎంత సంతోషపడతాడో అర్ధరూపాయ పోయిందని అవతలివాడు అంత బాధపడతాడు. అది నాకిష్టం లేదంటాడు. అంతేగాక ఇప్పుడు పదిపైసలు దొరికితే రేపు తప్పకుండా అంతకంటే ఎక్కువ పోతుందని అతని గాఢ నమ్మకం.

ఆ నమ్మకమే పునరాలోచనకు తావిచ్చింది. ఈ రోజు కిటికీ వచ్చిందని సంతోషపడితే రేపు అంతకంటే ఎక్కువ పోతే—భయం వేసింది. ఏదైనా పోవచ్చు. జేబులో డబ్బుపోవచ్చు. ఇంట్లో దొంగలు పడొచ్చు. ఇంకా ఇంకా ఏదైనా జరగొచ్చు. జరుగుతుందని గ్యారంటీ లేదనుకో. కాని జరగదని గ్యారంటీ లేదుగా. ఈ పాపం ఏ ఫలితానికి దారితీస్తుందో.

జీవితాంతం ఈ నేరం మనసును తొలిచేస్తుంది. నిత్యం ఆ పన్లు చేసేవాళ్ళకు అలవాటుగాని. తనలాంటి వాళ్ళకు కాదు. నేరాన్ని భరించటం తన చేతకాదు. ఆ కిటికీ దించేయమని చెప్పాలి.

దేవుడు మనకిచ్చింది చాలు. ఈ రోజు తప్పుచేస్తే ఏనాడైనా అందుకు శిక్ష అనుభవించాల్సిందే - తప్పు చేయడమూ వద్దు. శిక్ష భరించడమూ వద్దు. మనది మనకుంటే చాలు. అమ్మో! ఎంత బుద్ధిహీనమైన పని చేయబోయాడు తను. చెంపలేసుకొన్నాడు. క్షమించమని దేవుడ్ని వేడుకొన్నాడు.

డిపో లోకి వెళ్ళేటప్పటికి సామాన్లన్నీ బండిమీదికి ఎత్తి తాడుతో గట్టిగా కట్టివేశారు జారకుండా.

రామారావు బండివైపు చూశాడు. రెండు కిటికీలూ వున్నాయి.

"రెండు కిటికీలున్నాయే బండిమీద. ఈ చిన్న కిటికీ నాది కాదు. నాది ఒక కిటికీయే. దించండి దించండి" అన్నాడు ఎంత తొందరగా దించితే అంత మేలన్నట్లు.

"ఇది మీది కాదూ! అబ్బా. మళ్ళా తాళ్ళన్నీ యిప్పి కట్టాలా. సరుకె తేంత వరకూ కొంతసేపు ఈ దుండగూర్దయ్యాతిప్పలు పెట్టకపోతే. సరే ఆ పక్కన రాండ్రా దించుదాం" అంటూ అందరూ కలిసి ఆ కిటికీని దించారు. మళ్ళీ తాళ్లు వేసి కట్టారు.

రామారావు కిప్పుడు ఎంతో సంతృప్తి కలిగింది. తనెంతో మంచిపని చేసినట్లని పించింది. అందరూ ఆ పని చేయలేరనుకొన్నాడు.

బండి కదిలింది.

బండి నాలుగు ఫర్లాంగులు దాటిన తర్వాత— హఠాత్తుగా ఏదైనా మర్చిపోయానా అని అనుమానమొచ్చింది రామారావుకు. జ్ఞప్తిచేసుకొంటే ఇనుప కడ్డీలు మర్చిపోయాడు. రామారావుకు తన మీద తనకే కోపం, విసుగూ వచ్చింది. ఇప్పుడు మళ్ళీ టింబరు డిపో దగ్గరికెళ్ళి కడ్డీలు తెచ్చుకోవాలి. బండిమీద వేద్దామనుకొన్నాడుగాని కిటికీ విషయంలోపడి తను మర్చిపోయాడు. ఇప్పుడు రిక్షా చార్జీ దండగ.

ఎంత జ్ఞప్తి పెట్టుకోవాలనుకొన్నా ఏదో ఒకటి మర్చిపోతుంటాడు. ఆఫీసులో ఇంతే. ఇది, ఎప్పుడు ఏ ప్రమాదానికి దారి తీస్తుందోనని భయం. ఆ భయంవల్ల విపరీతమైన జాగ్రత్తలు తీసుకొంటాడు. అయినా ఏదో ఒకటి మర్చిపోతూనే ఉంటాడు. మతిమరపు మనిషిననే ఫీలింగ్ మతిమరపుయింకా యెక్కువ చేస్తుందని తెలిసినా దాన్ని పోగొట్టుకోలేకుండా వున్నాడు.

బండివాడ్ని అక్కడే వుండమని చెప్పి రిక్షాలోవెళ్ళి కడ్డీలు తీసుకొని వచ్చాడు.

బండి యింటికి చేరేటప్పటికి ఏడయింది. చీకటిపడింది. బండివాడికి డబ్బులిచ్చి పంపించేశాడు.

బాలగోపాలం



"ఓ పువ్వు పూసింది"
ఫొటో: అల్లాడ వెంకటేశ్వరరావు.
హనుమాన్ జంక్షన్

వర్షం రావటంవల్ల యింటిముందు బురదగా వుంది రామారావే రెండు గంపలు యిసుక బురద మీద చల్లి నడవటానికి వీలుగా చేశాడు. ఆ తర్వాత యింటి ముందున్న మున్సిపల్ బోరింగ్‌దగ్గర చేతులు కడుక్కొంటుంటే వాళ్ళమ్మగారు కేకేయటంవల్ల వస్తున్నానంటూ యింట్లోకి వెళ్ళిపోయాడు.

రాత్రి వర్షం పడలేదు. తెల్లారిన తర్వాత, మబ్బులేకుండా కాశం నిర్మలంగా వుంది. ఎండ కాయటంవల్ల ఇంటి పని చేసేవాళ్ళొచ్చారు వాళ్ళకు ఆ పనీ, ఈపనీ చెప్తుండగానే పొద్దెక్కిపోయింది. గబగబా స్నానంచేసి టిఫిన్ తిని బట్టలేసుకున్నాడు అలవాటు ప్రకారం పెట్టెతీసి గడియారం తీయబోయాడు. కాని గడియారం పెట్టెలో లేదు ఎక్కడ పెట్టానబ్బా అనుకొని, చేతికి పెట్టుకొన్నానేమోనని చూసుకొన్నాడు. ఉహూ! చేతికి పెట్టుకొంటేకదా వుండడానికి.

వాళ్ళమ్మగారి నడిగాడు. నేను చూడలేదంది. నాన్న నడిగాడు. నేను తీయలేదన్నాడు. మరెట్లాపోయింది.

ఆశ్చర్యమేసింది రామారావుకు. తను మామూలుగా పెట్టెలో పెట్టేవాడు. ఒక్కోసారి బద్ధకంతో పెట్టెపైద పెట్టేవాడు. అట్లే ఎక్కడైనా పెట్టి మరచిపోయాడా! ఎక్కడ పెట్టింది జ్ఞాపకముంటేగా. ఇల్లంతా వెదికాడు. అన్ని పెట్టెలు, అల్మారాలు వెతికాడు. గూళ్ళల్లో, పుస్తకాల అరల్లో, డ్రాయరు సొరుగుల్లో, అంతా వెదికాడు. ఎక్కడా కన్పించలేదు. ఎలుకలేమైనా ఈడ్చుకొని పోయాయేమోనని మూల మూలలా వెదికాడు.

"రాత్రి ఎక్కడపెట్టావో జ్ఞాపకం చేసుకోరా" అని అమ్మ అంది.

"ఎక్కడపెట్టానో గుర్తు లేదమ్మా. సాధారణంగా పెట్టెలో పెట్టేవాణ్ణి. రాత్రి పెట్టెలో పెట్టానో లేదో. పెటుంటే ఎక్కడికి పోతుంది" అంటూ తల గోక్కోవటం ప్రారంభించాడు.

"నీకీ మధ్య భయం లేకుండాపోతోంది. గడియారం ఎక్కడ పెట్టావో గుర్తు లేదంటే ఏమనాలి నిన్ను. చిన్నదీ, చితకదీ కాదు" అంటూ కోప్పడ్డాడు నాన్న.

"ఇంట్లోనే వుంటుంది. ఎక్కడికి పోతుంది. సాయంత్రం అఫీసు నుంచి వచ్చాక వెతుకుతాన్లే" అంటూ ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

మధ్యాహ్నం మీల్స్‌కు వచ్చినపుడు అమ్మనడిగితే "అన్ని మూలలా వెతికాను, ఎక్కడా కన్పించలే" దంది.


**FOR A BRIGHT CAREER**

**Radio-TV-Audio** day 3 Oct. 1980

**RADIO-T V-TAPE RECORDER** evening 17 Oct. 80

**Refrigeration-Air Conditioning** day 17 Oct. 1980

**Electrician / Wiremen.** day and evening 17 Oct. 80

Suitable for matriculate or non-matriculate with good English.
Become economically independent by learning a technical trade like many others who made their way through Datamatics way.

**HOSTEL ACCOMMODATION AVAILABLE**

**dc Datamatics corporation**
Liberty Buildings, Bashirbagh, Hyderabad.



# కావలెను

Registered by Govt

ఉద్యోగములు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వము లందు చక్కెర, పుగాకు కంపెనీలలోను Field Man, Field Asst, Field Maistry, Beekeeping Maistry, Tech Asst, V D O. ఉద్యోగములు నెలకు రు. 450/- నుండి 750/-ల వరకు జీతము పొందుటకు గవర్నమెంటువారిచే నిర్వహించబడు వ్యవసాయ పరీక్షలకు 2 నెలలు శిక్షణ యివ్వబడును. ఉచితం : శిక్షణ పొందు ప్రతివారికి స్టయిఫండు రు. 105/-లు, భోజనము, హాస్టలు వసతులు, పుస్తకములు యివ్వబడును.

అర్హతలు : 7th Pass to Degree Passed or Failed

స్త్రీలకు ప్రత్యేక హాస్టలు కలదు. పోస్టు ద్వారా కూడా తెలుగులో శిక్షణ కలదు. స్త్రీలకు ఎంబ్రాయిడరీ అల్లికలు ఉచితముగా నేర్పబడును. పై ఉద్యోగములు చేయుటకు శిక్షణ పొందువారు అప్లికేషనుకొరకు ఈ ప్రకటన వెలువడిన 12 రోజులలో రు. 4/- పోస్టల్ ఆర్డర్ / M. O. చేసి పొందవచ్చును.

**Principal, S. N. A. T. Training Institute**
**CHILAKALURIPET, GUNTUR Dt 522 616. (A.P.)**






# నిర్యాణం

ఆర్. వీరరాఘవన్, పార్టనర్, కె. ఆర్. బ్రదర్స్, ఎన్నార్ ఏజెన్సీస్ & ఖాను & కం, 7, స్ట్రాటెన్ ముత్తయ ముదలి వీథి, మద్రాసు-600 001 వారు 28-8-80న ఆకస్మికంగా మరణించారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.

ఆర్. వీరరాఘవన్
మరణం : 28-8-80

ఇట్లు
కుటుంబ సభ్యులు
మరియు మిత్రులు

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!




రాత్రి జరిగిన సంఘటనలన్నీ ఒక్కొక్కటి జ్ఞప్తి చేసుకొన్నాడు. కాని గడియారం ఎక్కడ పెట్టింది ఏమాత్రం జ్ఞాపకంలేదు. ఆఫీసుకు వెళ్ళాడుగాని ఏమాత్రం పని చేయలేకపోయాడు.

ఒక్కోసారి చేతులు కడుక్కుంటూ నీళ్ల లోపలిక పోతాయేమోనని చేతికున్న వాచ్‌ని విప్పి, నీళ్ళు పడనిచోట పెట్టి తర్వాత పెట్టుకునే వాడు. అట్లే నిన్న బోరింగ్ దగ్గర చేతులు కడుక్కుంటూ మర్చిపోయాడా! అతనికేమాత్రం జ్ఞాపకం రాలేదు.

ఇంట్లో లేదంటే తప్పకుండా బయటే యెక్కడో మర్చిపోయుండాలి. అందులో యెక్కువగా బోరింగ్ దగ్గరే మర్చిపోయుండటానికి అవకాశముంది. రాత్రి బోరింగ్ దగ్గరే చేతులు కాళ్ళు కడుక్కున్నాడు. ఇంట్లో కడుక్కోలేదు. కాబట్టి అక్కడ పెట్టే దానికే యెక్కువ అవకాశముంది.

ఇప్పు డక్కడ వెతికితే కన్పిసుందా. ఎంతమందో నీళ్ళు తీసికొనిపోతుంటారు. రాత్రి మర్చిపోయాడు కాబట్టి, ఉదయం ముందుగా నీళ్ళ కొచ్చిన వాళ్ళకు దొరికుంటుంది. లేకపోతే దారినపోయే వాళ్ళెవరైనా జేబులో వేసుకొని సంతోషంతో వెళ్ళిపోయుంటారు.

"ఎప్పుడూ బోరింగ్ దగ్గర కడుక్కోలేదు. ఖర్మజాలక రాత్రి కడుక్కున్న దానికి ఫలితం యిది" బాధపడ్డాడు రామారావు.

దేవుడికి దండం పెట్టుకొన్నాడు. ఏదో ఒక విధంగా గడియారం దొరికేటట్లు చేయమని వేడుకున్నాడు. దొరికితే టెంకాయకొడ్తాననికూడా మొక్కుకున్నాడు. తనకేసిగ్గనిపించింది ఆవిధంగా వేడుకోవడం అది ఎవరిచేతుల్లో పడిందో, ఎవరింట్లోనో ఉన్నదాన్ని మాయచేసి దేవుడు తనకిస్తాడా! ఇవ్వడు. కాని పోయిన గడియారం దొరకటానికి సహాయపడ్డాడేమోనని.

"ఈ రోజుల్లో ఏదైనా పోయినతర్వాత దొరకటం చాలా కష్టం. మనుషుల్లో నీతి చచ్చింది. తనదికాని దానిమీద వ్యామోహం ఎక్కువ. ఒకవేళ తను మర్చిపోయాడే అనుకో, చూసినవాడు ఎవరో ఇక్కడ గడియారం మర్చిపోయారని అందరినీ అడిగి ఎవరిదైతే వారికివ్వవచ్చుగదా, దొరికిందేచాలని జేబులో వేసుకోకపోతే అదే తనైతేనా దండోరావేసైనా ఎవరి వాచ్ వాళ్ళకిచ్చేసేవాడు. ఏం మనుషులో- అలగా జనం, అలగా బుద్ధులు" తిట్టుకొన్నాడు.

ప్రొద్దునే బోరింగ్ దగ్గరికి ఎవరైతే వస్తారో వారందరినీ అడిగాడు చూశారా అని. నేను చూళ్లేదని చెప్తూ- గడియారమా! పోయిందా! ఎట్లా పోయింది? ఇక్కడ పెట్టినట్లు బాగా గుర్తుందా? ఇంట్లో బాగా వెతికారా? అని రామారావును ప్రశ్నించటం మొదలెట్టారు. ఇక వాళ్ళనేమని అడగ్గలడు. వాళ్ళ ప్రశ్నలు చూస్తుంటే తెలివితక్కువవాణ్ణి ప్రశ్నించినట్లుంది. ఇక అడగటం మానుకొన్నాడు.

పాత గడియారం కొనుక్కుంటామనికి అందరికీ చెప్తే దొరికినవాళ్ల అమ్మడానికి ముందుకు వస్తారా అన్న ఆలోచన వచ్చింది రామారావుకు. కాని అప్పటికే ఆ వీధిలో సగంమందికి తెలిసిపోయింది

మ్యాజిక్ బుక్ : అను మహా గారడిజాల రహస్యం. తంత్ర విద్యలు ఆశ్చర్యపడగల ఎన్నో ట్రిక్కులు వివరించబడినది నేర్చుకొనవచ్చును? పోస్టు ఖర్చుతో రూ. 5-50. కుట్టు పని స్వబోధిని : రకరకాల దుస్తులు స్వయంగా కత్తిరించి కుట్టు నేర్చుకొనవచ్చును చిత్రపటములతో పోస్టు ఖర్చులతో రూ. 7-50 వర్తక రహస్యములు : స్నో. సిరా దినుసులు, అగరవత్తులు, పళ్ళపొడి, హేరాయిలు, అత్తరుచేయు రహస్యాలు వున్నాయి పోస్టు ఖర్చుతో రూ. 8-00. కొక్కోకము : (బొమ్మలతో) రూ. 5-50.

SRI DEVI BOOK DEPOT (J)
No-12, Saravana Mudali Street,
Madras-1.

ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.
Address
Samaj Kalyan (R.L. 78)
(P. O) Katri sarai (Gaya)

ఫలానాయన గడియారం పోయిందని. మరి తెలిసి తెలిసి యెవరు ముందుకొస్తారు అమ్మడానికి.

సోది చెప్పే ఎరుకలమ్మను అడిగింది వాళ్ళమ్మగారు. ఎవరికో దొరికిందని, అది యింకా వాళ్ళింట్లోనే వుందని, అయితే వీళ్ళకి మాత్రం యిక రాదని కుండబద్దలు కొట్టినట్టు చెప్పిందట. అయితే యెవరికి దొరికిందీ ఆమె చెప్పలేదు. ఒక సంవత్సరానికిగాని వీళ్ళకు తెలియదట. సోది డబ్బులు దండగ.

ఇక గడియారం మీద ఆశ వదలుకొన్నారు.

రామారావుకు మాత్రం చాలా కష్టంగా వుంది. టైమెంతో తెలియటంలేదు. ఇంకా టైమ్ కాలేదని ఆఫీసుకు నిదానంగా పోతే ఆ రోజు అర్ధగంట లేటు. మరుసటిరోజు టైమయిందేమోనని పరిగెత్తుకుంటూపోతే అర్ధగంట ముందుగానే పోయాడు. అందుకే ఈ మధ్య రోడ్డుమీద పోయేవాళ్ళను వాచ్ చేతికుంటే టైమెంతని అడగటం. దాన్ని బట్టి ఆఫీసుకు పోవటం జరుగుతోంది.

రామారావు టైమ్ తెలియనప్పుడంతా చాలా బాధపడేవాడు. ఊరక గడియారం పోగొట్టుకున్నానేఅని. అప్పుడే ఈ లోకం మీద, ఈ మనుషులమీద యెక్కడలేని కోప మొస్తుంది. ఆ గడియారం తీసుకొన్న వాళ్ళకు తగిన బుద్ధి చెప్పా లన్పిస్తుంది. పూర్వకాలం మంత్రాలుండేవట. నాకో మంత్రం వచ్చివుంటే గడియారం యిచ్చేంతవరకుముప్పుతిప్పలు పెట్టేవాడ్ని. కాని మంత్రం తెలియదే అని బాధపడ్డాడు.

ఈ వీధిలో వుండేవాళ్ళకు ఇక నుంచి ఎలాంటి సహాయం చేయకూడదని నిర్ణయించుకున్నాడు. ఎవరు మంచోళ్ళో, ఎవరు చెడ్డోళ్ళో అర్ధంగావటం లేదు. గడియారం పోయిందని చెప్పిన తర్వాతైనా తెచ్చివ్వచ్చుగదా. 'ఒక నీతీ,ఒకనియమం లేకుండా ఎందుకు బ్రతుకుతారో, ఏమో!' రామారావుకు తెలియలేదు.

ఇది జరిగిన నెల రోజులకు రామారావు ఆఫీసు పనిమీద హైద్రాబాదు పోయి వస్తున్నాడు. రాత్రి ప్రయాణం.

బస్సులో రామారావు ప్రక్కన కూర్చున్న వ్యక్తి కర్నూలులో దిగిపోయాడు. అతని పర్సు సీటు మీదపడి వుంది. అతను చూసుకోలేదు. గభాల్న కాళ్ళ క్రిందికి జరుపుకొన్నాడు రామారావు.

బస్సు కదిలింది. పర్సు పోయినతను రాలేదు.

రామారావు పర్సుతీసుకొని తెరిచాడు. నాలుగువందల డబ్బుంది అందులో. డబ్బే కాక అడ్రసు స్లిప్, ఫొటో కూడా ఉన్నాయి

ఇతరులసొమ్ము ముట్టరాదనే తన నియమం గుర్తుకొచ్చింది రామారావుకు. "ఆ నియమం తనకేమిచ్చింది. మనం ముట్టకుంటే మనసొమ్ము పోకుండా ఉంటుందా? మనసొమ్ముపోతూ ఉంటుంది. మనం ఇలా ముట్టుతూ ఉండాల్సిందే. నియమాలూ, వల కాళ్ళు!" అనుకొని అందులో ఉన్న అడ్రస్ స్లిప్, ఫొటో చింపి బయట పారవేశాడు. పర్సు జేబులో పెట్టుకొన్నాడు.

ఇంటికెళ్ళిన తర్వాత దేవునికో కొబ్బరికాయ కొట్టాలనుకొన్నాడు.

జమ్మలమడుగు పోలీస్ స్టేషన్ దగ్గర యస్.ఐ. బస్సు నిలబెట్టాడు. బస్సెక్కి, ముప్పైరెండవ నంబరు సీటెక్కడని కండక్టరు నడిగాడు. కండక్టరు చూపిస్తే నేరుగా రామారావు దగ్గరికొచ్చి "రామారావు మీరేగదూ" అన్నాడు.

"ఔను, ఎమిటి?" అడిగాడు రామారావు. ఎందుకు వచ్చారో అర్థం కాలేదు.

"మీ ప్రక్కన ఉన్నతను కర్నూలులో దిగిపోయాడుగదా. అతని పర్సు కన్పించలేదుట. మీ పేరు చెప్తూ మాకు మెసేజ్ పంపించాడు. మర్యాదగా ఆ పర్సు యివ్వండి" బెదిరించాడు యస్. ఐ.

"రామరామ. నేనాపర్సు తీయలేదండి. అతని సీటుమీదనే పడుంది. టీ త్రాగాలని బస్సుదిగి బస్సు కదిలేటప్పుడుయెక్కాను. అప్పుడుచూస్తే అతని సీటుమీదుంది. అతనెవరో అడ్రసేమిటో నాకేం తెలుసు. ప్రొద్దుటూరికెళ్ళిన తర్వాత పోలీస్ స్టేషనులో అప్పగిద్దా మనుకొన్నాను. ఇంతలో మీ రొచ్చారు. తీసుకోండి. అందులో యేముందోకూడా నేను చూడలేదు." అంటూ యస్. ఐ. చేతిలో పెట్టాడు.

యస్ ఐ. ని వొప్పించేటప్పటికి తల ప్రాణం తోకకొచ్చింది. బస్సులో అందరూ వింత మృగాన్ని చూసినట్లు చూస్తుంటే, తనమీద తనకే విపరీతమైన అసహ్యమేసింది రామారావుకు. ★


## దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం

క్యాన్సరు, క్షయ, పక్షవాతము, దమ్ము, గర్భస్రావము, గర్భపాతము, శ్వేత ప్రదరము, వంధ్యత్వము (గొడ్డుతనము) మాసికధర్మ వికారములు, నపుంసకత్వము, మూత్ర వీర్యనష్టము, శీఘ్రస్కలనము. గనేరియా, చర్మవ్యాధులు, నరముల బలహీనత, బోదకాలు మొదలగు రోగములకు విశేష చికిత్సలతో త్వరగా నివారణ చేయబడును. ఇదియేకాక స్త్రీలకు మాత్రమే మా మందులతో శస్త్రచికిత్సతో అవసరము లేకుండా సంతాన నిరోధనము చేయబడును. సంప్రదించండి.

డా. యన్. గోపాలరెడ్డి
MB.B.S.H MIMS.

యన్. భగవతీబాయి
యం. బి. బి. యస్. హెచ్.
రిజిష్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్

భగవతీ క్లినిక్

ఫీవర్ హాస్పిటల్ ఎదురుగా, నల్లకుంట, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్.

Vamsee Ads

## తెల్ల మచ్చల వైద్యం

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు నుండి ప్రశంసలు అందినవి. ఇది అంత ప్రశంసలు పొందటానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చం యొక్క రంగు మారి పోవటం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత ఇది ఎంత బాగా పనిచేస్తుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందుని ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాడి చూడండి. ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.

ఈ వైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)